

కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఖమ్మం నగర బిఆర్ఎస్ నాయకులు(వార్త 2లో)


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం । 02 । ఆగష్టు । 2023 । పేజీలు : 9


### రాష్ట్రంలో వరద బాధితుల్ని గాలికి వదిలి

# మహారాష్ట్రకు సీఎం కెసిఆర్

- మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- గోదావరికి ఇరుపక్కలా రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క ఇల్లు ఇవ్వలే
- వెయ్యి కోట్ల హామీ గోదారిలో కలిపేసిన కెసిఆర్
- హామీలివ్వడం, మర్చిపోవడం కెసిఆర్ లక్షణం





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 1 (మనం ప్రతినిధి) :** రాష్ట్రంలో వరద బాధితుల్ని గాలికి వదిలి తెలంగాణ సిఎం కెసిఆర్ మహారాష్ట్రను ఉద్ధరించడానికి వెళ్ళడాన్ని ఏమనాలని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఎం కెసిఆర్ ను ఘాటుగా విమర్శించారు. మంగళవారం కొత్తగూడెంలో వివిధ పార్టీల నుండి పొంగులేటి సమక్షంలో వందలాది మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా చేరిన సందర్భంగా పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరదల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా ముఖ్యంగా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు గత వరదల్లో సర్వం కోల్పోయిన తరుణంలో అందరికీ పక్కా ఇళ్ళు నిర్మించి, కొత్త కాలనీలు ఏర్పాటు చేస్తామని, వెయ్యి కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి, ఇప్పటివరకు కనీసం ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, ఒక్కటంటే ఒక్క ఇల్లు కట్టించకుండా, కెసిఆర్ ప్రజలను మోసం చేశారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. గోదావరి వరదల వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కలిగినటువంటి కష్టాలే, తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా సీఎంలు మారారు తప్ప కష్టాలు తీర్చే నాధుడే లేడని పొగలేటి విమర్శించారు. తెలంగాణ బిడ్డ సీఎం అయితే తమకు ఇది ఏదో మేలు జరుగుతుందని ఊహించుకున్న తెలంగాణ బిడ్డలకు, ఆంధ్ర పాలకుల కంటే తెలంగాణ సీఎం కేసీఆర్ నరకం చూపిస్తున్నారని విమర్శించారు. సిఎం కెసిఆర్ తో పాటు, ఆ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, 2లో..

## మగువా.. ఓ మగువా.. మీకెవ్వరు లేరు సాటి......

- వరదల్లో రాత్రి, పగలు అనకుండా కష్టపడిన మహిళా అధికారులు



- కలెక్టర్ ప్రియాంకని ఆదర్శంగా తీసుకున్న ఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్, డిఎంహెచ్ఓ
- వారి సేవల పట్ల ప్రజల హర్షం...

వివరాలు 2లో..

## అనుమానాస్పద స్థితిలో తల్లీ,కొడుకు మృతి





**సత్తుపల్లి , ఆగష్టు 01(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన అంగన్ వాడి ఆయాగా పనిచేస్తున్న రాయల తులశమ్మ (70), భర్త రాయల మల్లయ్య (లేటు) వారి కుమారుడు రాయల సత్యనారాయణ (చంటి)(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానికుల సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ఖమ్మం నుంచి క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ ను రప్పించి సంఘటన స్థలంలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. సంబంధిత తల్లి కొడుకుల మృతి పై అనుమానాస్పద కేసు నమోదు చేశారు. మెడ భాగంలో తీవ్రంగా కట్ చేయడంతో మృతి చెంది ఉంటారని, అనుమానాస్పద మృతిగా మృతురాలి కుమార్తె రాయల రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్లూరు ఏసిపి రామానుజం తెలిపారు, కేసు మిస్టరీని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని, ఇరువురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు, పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు,...



# మగువా ఓ మగువా.. మీకెవ్వరు లేరు సాటి......

## వరదల్లో రాత్రి, పగలు అనకుండా కష్టపడ్డ మహిళా అధికారులు
## కలెక్టర్ ప్రియాంకని ఆదర్శంగా తీసుకున్న
## ఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్, డిఎంహెచ్ఓ
## వారి సేవల పట్ల ప్రజలు, రాజకీయ నాయకులు హర్షం...

**భద్రాచలం, ఆగస్టు 1 (మనం న్యూస్):** ఏ పనైనా మగవారి మాత్రమే చేయగలరు అనే సమాజం నుంచి, మేము కూడా ఎందులో తక్కువ కాదని నిరూపించుకుంటున్న స్త్రీమూర్తులు నేటి సమాజంలో చాలామంది ఉన్నారు. ఆ కోవలోకే చెందినవారే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక, భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి. వైద్య ఆరోగ్య శాఖ అధికారిని శిరీష .ఈ నలుగురు అధికారులు గత కొన్ని రోజుల క్రితం భారీ వర్షాలు, వరదలతో జిల్లా జిల్లా ప్రజలు భయాందోళనలకు గురవుతున్న సందర్భంలో మేమున్నాము అనే భరోసా వరద బాధితులకు ,ప్రజలకు కల్పించారు. వీరి సేవల పట్ల ప్రజల కూడా సంతృప్తి వ్యక్తం చేశారు.





ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, ఏజెన్సీలో భారీ వరదలు సంభవించాయి. ఈ రెండు విధాలుగా ప్రకృతి విలయానికి ప్రజలు అల్లాడిపోయారు. గంట, గంటకు పెరుగుతున్న గోదావరి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను లెక్కచేయకుండా రాత్రి పగలు అనే సమయాన్ని సైతం పక్కనపెట్టి 24/7 ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి యోగ క్షేమాలు, వారికి కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తూ ఏ ఆపద వచ్చినా తామున్నామని భరోసా కల్పించారు ఈ నలుగురు మహిళ అధికారులు. వారి సలహాలు,సూచనలు పాటించి ముంపు ప్రాంతాల్లో పునరావస కేంద్రాలకు తరలివెళ్లి ప్రజలు కూడా అధికారులకు సహకరించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రతిరోజు అన్ని మండలాలను పర్యటించి అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంలో సఫలీకృతం అయ్యారు. భద్రాచలం వద్ద గోదావరి జూలై 26వ తేదీ నుంచి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయిన వెంటనే, అధికారులు ఆగమేఘాల మీద ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు. జూలై 27 అర్ధరాత్రి 1 గంటకు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రతి మండలంలో పర్యటిస్తూ అధికారులకు, ప్రజలకు తగు సూచనలు చేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూలై 29 రాత్రి 10 గంటల సమయంలో గోదావరి వరద భద్రాచలం వద్ద 56 అడుగులకు చేరుకుంటున్న సమయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మళ్లీ ప్రతి మండలం పర్యటిస్తూ అధికారులను,ప్రజలను అప్రమత్తం చేస్తూ వచ్చారు. భద్రాచలం మండలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి సైతం ప్రతిరోజు అర్ధరాత్రి 2 గంటల సమయంలో ముంపు కాలనీలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూనే వారిని పునరావాస కాలనీకు తరలించారు. ఆర్డీవో రత్న కళ్యాణి మిగతా అధికారులు మనోటిరింగ్ చేస్తూ ఉన్నారు. డిఎంహెచ్వో శిరీష వర్షాలకు వరదలకు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తన సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు,' సలహాలు ఇస్తూ ప్రజల అనారోగ్యం కాకుండా చర్యలు తీసుకున్నారు . వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండటం హర్షించదగ్గ పరిణామం. ఈ నలుగురు మహిళ అధికారులు ఇలాంటి విపత్కర పరిస్థితిలో రాత్రి, పగలు అనకుండా పని చేసి వరద బాధితులు, ప్రజలు, ఉన్నతాధికారులు ,రాజకీయ నాయకులు, నుంచి ప్రశంసలు అందుకున్నారు.

# పారిశుధ్య చర్యలపై సమీక్ష

## శ్రద్ధ వహించకపోతే కఠిన చర్యలు : ఛైర్మన్, కమిషనర్



**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలపై మంగళవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ వ్యవస్థ కొంత మేరకు దెబ్బతిందని. మళ్లీ పూర్తిస్థాయిలో పకడ్బందీగా నడిపించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ సిబ్బంది శ్రద్ధ వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలం అంటూ వ్యాధులు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పట్టణ ప్రజలని పరిశుభ్రంగా ఉంచే విధంగా చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు చెత్త వాహనాలు ప్రతి ఇంటికి వెళ్లాల్సిందే అని ఆదేశించారు. కాలువలు పరిశుభ్రంగా ఉంచాలి సమయ పాలన పాటించాలన్నారు. ఏక్కడ ఏ పని జరిగిన స్థానిక వార్డు కౌన్సిలర్ తోటి సంతకాలు తీసుకోవాలన్నారు. వరుసగా మూడు రోజులు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా రాకపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఉదయం 5:30 నుండి మధ్యాహ్నం 1 వరకు అధికారులు ఏ సమయం లో అయినా వెళ్లి ఇన్స్పెక్షన్ చేయవలసిందిగా ఆదేశించారు. అధికారులు వచ్చిన వేళ వార్డులో పని చేసే వర్కర్ అక్కడ లేకపోతే వెంటనే ఉద్యోగం నుంచి తొలగిస్తూ లెటర్ ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కుమార్ స్వామి, డి ఈ నవీన్ , ఆర్ ఐ శ్రీనివాస్ , ఏఈ శంకర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ . జవాన్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరద బాధితుల్ని గాలికి వదిలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు అందరూ ప్రజలకు రకరకాల భ్రమలు కల్పించి పథకాలను 'లాంచింగ్' చేయడమే తప్ప పూర్తి చేసిన దాఖలాలు లేవని పొంగులేటి ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఖమ్మం పాలేరు నియోజకవర్గాలకు సంబంధించి మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాళ్ళు కడతామని అందుకోసం 150 కోట్లు కేటాయింపులు చేయాలని మంత్రివర్గంలో తీర్మానించారు. గతంలో భద్రాద్రి కి వంద కోట్లు, భద్రాచలం ప్రాంతంలో గోదావరి వరదల వల్ల కలుగుతున్న నష్టానికి గాను 1000 కోట్లు ప్యాకేజీ ప్రకటించి ఇప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా, ప్రజలను మభ్యపెడుతున్న తీరుగానే ఖమ్మం మున్నేరు రిటైనింగ్ వాల్ ప్రకటన కూడా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని పొంగులేటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఇదే క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తిస్తుందని ప్రకటించడం పట్ల సంతోషిస్తున్నాం కానీ, ఎన్నికలు దగ్గర పడిన సమయంలోనే ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కి గుర్తుకొచ్చారా అంటూ ప్రశ్నించారు. ఇదే ఆర్టీసీ ఉద్యోగులు రెండేళ్ల క్రితం తమ హక్కుల కోసం ఎలాంటి ఉద్యమాలు చేపట్టారో? వారి పట్ల సీఎం కేసీఆర్ ఎంతటి కఠినమైన వైఖరి అవలంబించారో, ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నాయని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో వరదల కారణంగా ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వేలాది మంది ప్రజలు నిరాశ్రయులై ఎన్నో ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రజానీకాన్ని గాలికి వదిలిపెట్టి, మహారాష్ట్ర వెళ్లి అక్కడ వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న నాయకులను, అభ్యర్థులను, ప్రలోభపెట్టి తాను పెట్టిన జాతీయ పార్టీలోకి వేస్తే, తాను అక్రమంగా సంపాదించుకున్న డబ్బుతో వారిని ప్రజాప్రతినిధులుగా తయారు చేస్తానని నమ్మబల్కుతున్నారని, పొంగులేటి విమర్శించారు. గతంలో తాను అన్న విధంగా ఏ ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని అసెంబ్లీ గేటు తాకనివ్వనని అన్న మాటకు కట్టుబడి ఉన్నానని, కానీ అది తన మాట కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరి మాట అదేననివారందరి గొంతుకగా తాను చెప్పానని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న మూడు జనరల్ నియోజకవర్గాలలో తనను ఎక్కడ నుండి పోటీ చేయమని ఆదేశిస్తే అక్కడినుండి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పొంగులేటి మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

**కొత్తగూడెంలో భారీ ర్యాలీ.....**

పొంగులేటి సమక్షంలో కొత్తగూడెంలో భారీ చేరికలు ఉన్న నేపథ్యంలో మంగళవారం పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు కొత్తగూడెం పాత బస్ డిపో దగ్గర నుండి, వేలాది మోటార్ సైకిళ్ళు, ఆటోలు, కార్లలో విద్యానగర్ కాలనీలో పొంగులేటి నూతనంగా ఏర్పాటు చేసిన, తన క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆలస్యమైనప్పటికీ కార్యకర్తలు విసుగు చెందకుండా ర్యాలీ నిర్వహించటం విశేషం.

**భారీ చేరికలు....**

మాజీ ఎంపిగా సుపరిచితులైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎం కేసీఆర్ తో విభేదించి, కాంగ్రెస్ పార్టీలో చేరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో ఛైర్మన్ ఎన్నికల కమిటీ సభ్యునిగా నియమితులైన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకునిగా తొలిసారి కొత్తగూడెంలో భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీతో సహా వివిధ పార్టీల్లో కొనసాగుతున్న కార్యకర్తలు, కొందరు ప్రజాప్రతినిధులు, వందలాదిమంది కొత్తగూడెం క్లబ్లో పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, టిపిసిసి కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మార్కెఫడ్ మాజీ చైర్మన్ బుర్ర రాజశేఖర్, వైరా నియోజకవర్గ పొంగులేటి ప్రతిపాదిత అభ్యర్థిని భానోత్ విజయాబాయి, అశ్వారావుపేట నియోజకవర్గం పొంగులేటి ప్రతిపాదిత అభ్యర్థి జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు, ఊగంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేందర్ త్రివేది, లింగం పిచ్చి రెడ్డి, చింతలపూడి శేఖర్, లక్కినేని సాయి భారీ సంఖ్యలో పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల సాకారం చేసిన మంత్రి పువ్వాడ

## రూ.150 కోట్లతో మున్నేరు పై ఆర్‌సిసి వాల్ నిర్మాణం
## క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో హర్షాతిరేకాలు
## సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు పాలాభిషేకం

**ఖమ్మం, ఆగస్టు 1 (మనం బ్యూరో) :** ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల కల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక పార్టీలు ఏళ్ల తరబడి ఆయా ప్రాంత ప్రజలను కేవలం తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే వినియోగించుకున్నారని, నేడు ఖమ్మం ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలితంగా బాధితుల చిరకాల కోరిక నెరవేరనుందని తెలిపారు. ఆర్‌సిసి కాంక్రీట్ వాల్ నిర్మించడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని సంకల్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేబినెట్ లో ప్రతిపాదించగా సీఎం కేసీఆర్ నాయకత్వం లో కేబినెట్ ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. మున్నేరుకు రెండు వైపులా ఆర్‌సిసి కాంక్రీట్ వాల్ నిర్మాణతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. కరకట్ట నిర్మాణ చేపడితే చాలా మంది ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఅర్‌కి స్థానిక పరిస్థితులను నివేదించిన దరిమిలా మంత్రి ఆలోచనతో సంతృప్తి చెందిన సిఎం తక్షణమే రూ.150 కోట్లు మంజూరు చేయడం పట్ల యావత్ ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మున్నేరు బాధితులు పెద్ద ఎత్తున పండగ చేసుకున్నారు. తమ కష్టాలు తొలగించాలని మొన్న మంత్రి పువ్వాడ కు విజ్ఞప్తి చేసిన బాధితులు రెండు రోజులు గడవక ముందే ఈ సమస్యకు పరిష్కారం చూపడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ మున్నేరు నది ఒడ్డున గల బతుకమ్మ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి కేసీఅర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

## బీఎస్పీ పాలేరు అసెంబ్లీ ఇంఛార్జి బి.ఉపేందర్



**కూసుమంచి, ఆగస్టు 1(మనం న్యూస్)** :పేద ప్రజలందరికీ ఇండ్లు మంజూరీ చేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి, పాలేరు అసెంబ్లీ ఇంఛార్జి బి.ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూసుమంచిలో మంగళవారం జరిగిన మండల స్థాయి జనరల్ బాడీ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అరకొర గా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని, అర్హులైన వారిని విస్మరించారని విమర్శించారు. సొంత జాగా ఉంటే ఇంటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలని అన్నారు. కూసుమంచి మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన దళితులందరికి చెరువుల చుట్టూ ఉన్న చెరువు శిఖం భూములు మూడు ఎకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూసుమంచి మండలంలో గల జర్నలిస్టులకుప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే చేసి వారికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక అధికారులను కోరారు. తక్షణమే దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని కోరారు. కూసుమంచి మండలంలో దళితులు ఆక్రమించుకున్న భూములు ఎక్కడైనా ఉంటే ఆ దళితులందరికీ న్యాయం చేసి పట్టా ఇప్పించాలని కోరారు. ఈ దళితుడికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఇప్పటికే కూసుమంచి మండలంలో చాలామంది దళితులకు బీఎస్పీ పార్టీ తరఫునవారి న్యాయమైన సమస్యల కోసం పోరాటాలు చేసి సాధించి పెట్టినమని తెలిపారు. రానున్న రోజులలోప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామని. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి, బీఎస్పీ మండల అధ్యక్షుడు దుంపల సాయి చరణ్, చిన్నారి, చందు జ్యోతి, మనెమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 9న మహేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**ఖమ్మం, ఆగస్టు 1 (మనం న్యూస్)** : ఈ నెల 9న సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు తెలిపారు. ఖమ్మం నగరంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా మహేష్ సేన అధ్యక్షులు అప్పని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతాయన్నారు. 5న బుర్రిపాలెంలో కీర్తిశేషులు హీరో కృష్ణ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు, ఖమ్మం నగర గౌరాధ్యక్షులు నాగార్జునపు బ్రహ్మం, జిల్లా కరస్పాండెంట్ ఎన్.వెంకన్న , చింతకాని మండలం ప్రెసిడెంట్ సట్టు సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు పెరుమాళ్లపల్లి వీరబాబు , ఊటుకూరి వెంకటేశ్వరరావు , నగర ఆర్గనైజర్ కందుకూరి అశోక్ , నగర కన్వీనర్ పులిపాటి సంపత్ , ఉపాధ్యక్షులు బుర్రి మోహన్రావు , నగర సహాయ కార్యదర్శి నల్లబల్లి గౌతం , నేలకొండపల్లి మండలం అధ్యక్షులు మర్రి శివ తదితరులు పాల్గొన్నారు

## సొంత మండల ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే ..

### టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్..



**కరకగూడెం ఆగస్టు 1 (మనం న్యూస్)**: కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలంలో పర్యటించి, వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన టిపిసిసి సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు సొంత మండల ప్రజలను పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు.వర్షాల వలన వరదలు వచ్చి దెబ్బతిన్న ప్రధాన రహదారిలోని కరకగూడెం చిరుమల్ల గ్రామాల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి ఇరువైపులా తెగిపోయి వారం రోజులుగా రాకపోకలు ఆగిపోయిన ఇప్పటివరకు దీనికి అతిగతి లేదని.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ ప్రధాన రహదారిపై ఆధారపడి ఉన్న రెండు గ్రామపంచాయతీల లోని సుమారు 8 గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఇబ్బంది పడుతున్న కనీసం తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం చేసే పరిస్థితి లేదన్నారు.దమ్మున్న నాయకుడు అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు గత సంవత్సరంలో వరదలు వచ్చి చిరుమళ్ల నుంచి ఐలాపురం వెళ్లే రహదారి తెగిపోయిన ఇప్పటివరకు దాన్ని మరమ్మత్తు చేయించలేకపోయారని ఎద్దేవ చేశారు.వరదలు వచ్చి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు రోడ్ షోలకు మాత్రమే పరిమితం అయ్యారు తప్ప ప్రజలను పట్టించుకునే స్థితిలో లేరన్నారు.కావున వరద బాధితులకు నష్టపరిహారం తక్షణ సహాయం అందించాలని, తెగిపోయినటువంటి బ్రిడ్జిలు,రోడ్లు, చెరువులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎర్ర సురేష్, యువజన నాయకులు వజ్జా మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల కళాశాల నందు మానవ హక్కుల పై అవగాహన సదస్సు



**మధిర,ఆగస్ట్1(మనం న్యూస్)**: మధిర మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాల నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంగళవారం కుంచం కృష్ణారావు ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్,ఖమ్మం జిల్లా సలహాదారులు ఎం. యశోద,మధిర డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. నిరోషా మాట్లాడుతూ మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల,సమాచార హక్కుల,పరిరక్షణ చట్టాలపై మా విద్యార్థునిలకు ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**తిరువమలాయపాలెం, ఆగస్టు 1 (మనం న్యూస్)** : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల భాగంగా మంగళవారం నాడు తిరుమలాయ పాలెం మండల పరిధిలోని పడమటి తండా అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ప్రసూన హాజరైనారు. తల్లుల సమావేశం లో సూపర్వైజర్ ప్రసూన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు అందించడం వలన వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఇతర ద్రవపదార్థాలు ఏమి ఇవ్వకూడదని ఆమె వివరించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనంగా ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వయస్సు నిండే వరకు తల్లిపాలు ఇస్తూనే ఉండాలని తల్లులకు అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఏఎన్ఎం సుగుణ, అంగన్వాడి టీచర్ ఇర్రి పద్మ కుమారి, ఆశా వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలి

### ఎంపీడీవో కే జమలారెడ్డి



**నేలకొండపల్లి, ఆగస్టు 1(మనం న్యూస్)** : పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని ఎంపీడీవో కే జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చెరువు మాదారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి తల్లికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్ ఇతర సిబ్బంది గర్భిణీలు బాలింతల పుట్టిన పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో వారు భోజనం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా వారిని చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణీలు తల్లులకు బాల అమృతం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, గ్రామ సర్పంచ్ ఈఊరి సుజాత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గర్భిణీలు, ఎస్ఎంసి చైర్మన్లు, తల్లులు, ఆరోగ్య కమిటీ సభ్యులు ఝాన్సీ, ఉప్పలమ్మ, మంగమ్మ, కవిత, మధ్యాహ్న భోజన వర్కర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, ఏఎన్ఎంలు, శ్రీదేవి, జ్యోతి, ఆశా కార్యకర్తలు, పాపమ్మ, ప్రభావతి, అంగన్వాడీ టీచర్ కే కోటేశ్వరి, వివో వెంకటలక్ష్మి, రాంబాయి, కిశోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, మోడీ ల బూటకపు హామీల ను నమ్మి మరోసారి మోసపోకండి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 1 (మనం న్యూస్)** : మండలంలోని పాతర్లపాడు గ్రామం లో ఇంటింటి కి వెళ్లి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ను వివరించి రానున్న ఎన్నికల్లో హస్త గుర్తుకు ఓటు వేసి తెలంగాణా రాష్ట్రము లో మరియు కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చే లా ఆశీర్వాదించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి కోరారు. కెసిఆర్, మోడీ ల బూటకపు హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, తిరమలాయపాలెం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బాజా సత్యనారాయణ, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు తమిర ఉపేందర్ రెడ్డి, బాజా మల్లయ్య, నెలమర్రి రాములు, దొంతగాని ఉపేందర్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు షేక్ మాదార్, మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న, సయ్యద్ కరీం,కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల టీవి సెల్ నాయకుడు ఊట్కోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ మండల నాయకుడు ఎల్లావుల రవి మరియు ఇతర గ్రామ నాయకులు పాల్గొన్నారు

# నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

## – బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ నాయక్



**ఏన్కూరు, ఆగస్ట్ 1(మనం న్యూస్):** ఇటీవల కురిసిన భారీవర్షాలతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్యా శ్యాంసుందర్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఏన్కూరు మండలంలో బీజేపీ నాయకులతో కలిసి వర్షాలకు దెబ్బతిన్న పంటలను, కల్వర్టు లను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాల్లో కురిసిన భారీవర్షాలకు వేల ఎకరాల్లో పత్తి, మిర్చి, నారుమళ్ళు దెబ్బతిన్నాయని, రైతులు లక్షల్లో నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ ప్రభుత్వం గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇస్తామని చెప్పిన నష్టపరిహారం ఇంతవరకూ ఇవ్వకపోవడం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమన్నారు. రైతులపై ప్రభుత్వానికి ఏపాటి ప్రేమాభిమానాలు ఉన్నా దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తూతకలింగన్నపేట, బిఆర్ పురం, రాజలింగాల గ్రామాల సమీపంలోని కల్వర్టులు వరదలకు దెబ్బతిని వాహనదారులకు ఇబ్బందిగా మారాయని, దెబ్బతిన్న కల్వర్టుల మూలంగా కొంతకాలంగా ఎంతోమంది వాహనదారులు వాటిలో పడి ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం చొరవచూపి దెబ్బతిన్న కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేయించి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని, లేనిపక్షంలో రాబోయే కాలంలో బీజేపీ ఆందోళనలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు, మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, వైరా మండల అధ్యక్షుడు ఏలే భద్రయ్య, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి ఈసం రమేష్, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, మండల ఉపాధ్యక్షుడు మోరెబోయిన కృష్ణ, దళిత మోర్చా అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్‌లో దొరవారు.. శ్మశానంలో పేదవారు : టిడిపి







**మధిర,ఆగస్ట్1(మనం న్యూస్):**అంతకు ముందున్న ప్రభుత్వాలు టిక్కీలాంటి చిన్నగదున్న ఇల్లు కట్టారని, పేదోడింటికి అల్లుడు కూతురు వస్తే ఒక గదింట్లో ఏడ పడుకుంటారని, అందుకే పేద కుటుంబాలకు 125 చదరపు గజాల్లో అన్ని వసతులతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఉచితంగా కట్టించి ఇస్తామని, 2022 నాటికీ ఇల్లు లేని వాళ్ళు తెలంగాణలో ఉండకూడదని కెసిఆర్ ప్రభుత్వం 2015లో డంబాలు పలికిందని, ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలిచ్చి ఇప్పుడు బోర్లాపడిందని టిడిపి నాయకులు విమర్శించారు. ప్రభుత్వ పథకాలైన దళిత బంధు, రైతు బంధు, బీసీ బంధులన్నీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు తయారయ్యాయని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అయిదు లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించి, కనీసం రెండు కూడా పూర్తి చేయలేదని, కొన్నిటిని సగంలోనే గాలికి వదిలేశారని, మిగులు బడ్జెట్ తో సాధించుకున్న రాష్ట్రాన్ని లక్షలకోట్ల అప్పులతో ముంచెత్తుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ కేంద్రం మధిరలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక, బేస్ మెంట్ దశలోనే నిర్మాణం నిలిచిపోయి, మొండిగోడలుగా దర్శనమిస్తున్న 22 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తెలుగుదేశం నాయకులు పరిశీలించారు. దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా పని నిలిచిపోయిందని, పిచ్చి మొక్కలు, తుప్పలతో ఆప్రాంతమంతా నిండిపోయిందని, చవుడు నేలతో వున్న ఆప్రదేశంలో వర్షం పడితే చుట్టూ మోకాల్లోతు నీళ్లుంటాయని తెలిపారు. సరిగ్గా ఇళ్ల నిర్మాణాలను ఆనుకొని స్మశానం వుందని, నివాసానికి ఏమాత్రం పనికిరాదని, పాచిపోయిన అన్నం ముష్టి వేసినట్టు, ఏదోచోట నాలుగిళ్ళు కడితే మనపనైపోద్ది అన్నట్టుగా, ఈ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి అనుకూలంగాలేని చోట ప్రతిపాదన చేసి ఇళ్లనిర్మాణం చేపట్టి, ప్రజాధనాన్ని బూడిదలో పోసిందని విమర్శించారు. తక్షణమే అనువైన చోట సకాలంలో ఇళ్లనిర్మాణం పూర్తిచేసి అర్హులైన లబ్దిదారులకు అందచేయాలని వారు డిమాండ్ చేసారు. నాయకుల బృందంలో మధిర రూరల్ టీడీపీ మండలాధ్యక్షుడు మార్నేడి పుల్లారావు, మధిర టౌన్ పార్టీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మైనేడి జగన్మోహన్, మేడా వెంకటేశ్వరరావు తదితరులు వున్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభ ను విజయవంతం చేయండి



**మధిర,ఆగస్ట్1(మనం న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు నెలలో హైదరాబాదులో మాదిగల విశ్వరూప మహాసభ తలపెట్టదలిచామని ఈ సభకు మధిర నియోజకవర్గం మాదిగ విద్యార్థులంతా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని విద్యార్థి నాయకులు కోరారు. మధిర మండల కేంద్రంలోని శ్రీనిధి జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థుల సమావేశాన్ని ఎంఆర్పీఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై గత 29 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం ఫలితంగా ప్రస్తుతం లక్ష్యం చేరుటకు చివరి దశలో ఉన్నామని అన్నారు.మాదిగ జాతికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో జరుగుతున్న అన్యాయంపై దండోరా వేయడానికి మాదిగ విద్యార్థులంతా సిద్ధం కావాలని, హైదరాబాద్ కు తరలాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ కమిటీ నిర్మాణానికి మండలాల ఇన్చార్జీలను ప్రకటించారు. మధిర మండల ఇంచార్జ్ గా చటారి సుమంత్ మాదిగ, కో- ఇంచార్జ్ దొరనాల సామ్యూల్ మాదిగ, ఎరుపాలెం మండల ఇన్చార్జిగా కారుపాటి నితిన్ మాదిగ, బోనకల్ మండల ఇంచార్జ్ గా పొట్ట వరుణ్ కుమార్ మాదిగ, కో-ఇంచార్జ్ గా జెరిపోతుల శశిభూషణ్ మాదిగ ను నియమించారు. ఈ సమావేశంలో ఎం ఎస్ ఎఫ్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చెడిపల్లి రఘువరన్ మాదిగ, ఎంఎస్పి మధిర నియోజకవర్గం ఇన్చార్జి హనుమంతరావు మాదిగ,ఎం ఈ ఎఫ్ నాయకులు ఇనొక్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు గుమ్మడి రామారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు హరీష్ మాదిగ, కనక పొడి శ్రీనివాస్ మాదిగ,రాజేష్ మాదిగ, పాల్గొన్నారు.

# బోనకల్ లొకేషన్‌కు 108 వాహనం కేటాయింపు



**బోనకల్, ఆగష్టు 1(మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం చింతకాని, బోనకల్ మండలాల పరిధిలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం బేసిక్ లైఫ్ సపోర్ట్ 108 నూతన వాహనాన్ని బోనకల్ లోకేషన్ కు కేటాయించింది. దీనిని మంగళవారం రోజు సీఎం కెసిఆర్, ఆరోగ్య శాఖ మాత్యులు టి హరీష్ రావు ప్రారంభించారు .ఇది పూర్తిగా జిపిఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తుందని చింతకాని, బోనకల్ మండల ప్రజలు అత్యవసర సమయంలో వైద్య సహాయం కోసం ఈ వాహనాన్ని వినియోగించుకోవాలని ఎమర్జెన్సీ సాంకేతిక నిపుణులు కోట భాను సహన్, నండ్రు మనోహర్ ,పైలెట్ వెంకట్రావు ఎంఎం చక్రవర్తి కోరారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**బోనకల్, ఆగష్టు 1(మనం న్యూస్)ః** బోనకల్ మండలం ఎంపిడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపారు. గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పనికి తగిన వేతనం చెల్లించాలని, కార్మికులకు ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు వారికి ఉన్న అర్హతలను బట్టి సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. బోనకల్ ఎంపీడీఓ కి పంచాయతీ కార్మికుల పక్షాన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఇంచార్జి పల్లెపొంగు విజయ్ కుమార్, మధిర అధ్యక్షులు దారేల్లి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ,బోనకల్ మండల అధ్యక్షులు అంతోటి శివ,శ్రీనాథ్, సాయి కుమార్ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి



**కారేపల్లి రూరల్, ఆగస్టు1 (మనం న్యూస్);**ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తవిసి బోడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నునావత్ కళ్యాణ్ (23) ఆదివారం రాత్రి తన డ్రైవింగ్ పని ముగించుకుని వరుసకు బాబాయి అయిన అజ్మీర చిన్నేశ్వరరావు ద్విచక్ర వాహనం పైన ఇరువురు కలిసి తవిసిబోడు గ్రామానికి వస్తున్న క్రమంలో ఆ మార్గం గుండా వేగంగా వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను ద్విచక్ర వాహనం దిగి కళ్యాణ్ ఆపబోయాడు ఈ క్రమంలో టేకులపల్లి మండలం మంగ్యా తండాకు చెందిన మాలోత్ శివాజీ వేగంగా ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చి కళ్యాణ్ను ఢీకొట్టాడు. ట్రాక్టర్ తగలడంతో కళ్యాణ్ తలకు బలంగా గాయమైంది. హుటాహుటిన కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కళ్యాణ్ మృతి చెందాడు. ఈ విషయమై కళ్యాణ్ తండ్రి నునావత్ వెంకన్న ఫిర్యాదు చేయగా కారేపల్లి ఎస్సై పుష్పల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బస్తీ దవాఖానాలను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



**మధిర, ఆగస్ట్ 1(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డ్, 7వ వార్డులోని బస్తి దవాఖానాలను మంగళ వారం మధిర మునిసిపల్ చైర్పన్ ఆకస్మిక తనిఖీ చేశారు.డెంగ్యూ మలేరియా మరియు సీజనల్ వ్యాధులపై ఆరా తీశారు, అనంతరం 6వ వార్డ్ నందు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ఇంట్లో మరియు మీ ఇంటి పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎవరికి వారే ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి ,వైస్ చైర్మన్ విద్యా లత , 6వ వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి , పిహెచ్సి డాక్టర్ పృథ్వీ , ఏఎన్ఎంలు లు అంగన్వాడీలు, ఆర్పీలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 1(మనం న్యూస్):** గ్రామ పంచాయితీ కార్మికులకు బిజెపి నాయకులు సంఘీ భావం తెలిపారు. పంచాయితీ కార్మికుల సేవలను గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం రాష్ట్ర బీజేపీ పార్లమెంటరీ కమిటీ ఇంచార్జి నంబూరి రామలింగేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో సొంత వాళ్ళు కూడా చేయలేని పనులను ప్రాణాలకు తెగించి కృషి చేశారని, గోదావరి వరద ప్రాంతాల్లో విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను పణం గా పెట్టీ సేవలందించిన పంచాయితీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బీజేపీ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఈవూరి నాగేశ్వర్ రావు, కామిషెట్టి రంగారావు, వడ్లమూడి శ్రీనివాసరావు, గుమ్మ గంగరాజు, వడ్డేపల్లి దయాకర్ ,పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## 8 వరకు తల్లిపాల వారోత్సవాలు....







**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 01( మనం న్యూస్) :** మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ఎర్రగుంట పిహెచ్ సి డాక్టర్ ప్రియాంక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పుట్టిన ప్రతి బిడ్డను ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, అప్పుడు బిడ్డ ఆరోగ్యం అంతగా ఉంటాడని, ఉద్యోగి తల్లుల బిడ్డలకు తల్లిపాలు ఇచ్చే విధంగా సమయం కేటాయించాలన్నారు. తల్లులందరికి బిడ్డలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ప్రియాంక వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం, గుంపెన సొసైటీ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, కొత్తూరు వెంకటేశ్వర్లు, జంగాల ఉమా, చల్లా రాంబాబు, హెచ్ ఎస్ నాగేశ్వరరావు, హెచ్ ఈ ఓ కృష్ణయ్య, డిపిఎమ్ఓ వెంకటేశ్వర్లు, ఎం పి హెచ్ ఎ కోటేశ్వరరావు, ఎం ఎల్ హెచ్ పి వరప్రసాద్, సానియా ఏఎన్ఎం లు జ్యోతి, చంద్రకాంత, భవాని, జ్యోతి,పార్వతి,నరసమ్మ,సుభద్ర,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ని వీడి బిఆర్ఎస్‌లో చేరికలు







**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 01(మనం న్యూస్):** మండలం నుంచి సుమారు 100 కుటుంబాల వారు మంగళవారం కాంగ్రెస్ పార్టీనీ వీడి అధికార బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా వారందరికీ అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట (మండలం), తాటి సుబ్బన్నగూడెం (గ్రామం)లో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, భారత రాంబాబు, చల్లా రాంబాబు ,జంగల ఉమామహేశ్వరరావు, పుచ్చకాయల నర్సారెడ్డి, బండి మాధవరెడ్డి, సర్పంచ్ రాములు,సవలం ప్రకాష్, లక్ష్మణరావు, బొమ్మకంటి వెంకటేశ్వరరావు, నేరెళ్ల లాలయ్యా,వడ్డేపల్లి వెంకటేశ్వర్లు,కొత్తపల్లి లక్ష్మణరావు, తలారి శంకర్,నీలం వెంకటేశ్వర్లు, చంటి, సుమన్, రమేష్,వడ్డే సత్యం, పేద్దగొడ్ల పుల్లరావు, యసరపు వెంకటేశ్, రాము,ఎస్.కె పాషా,వెంకట చారి, సైదులు,చల్ల నాగరాజు, పిడిమర్ల సురేష్ రెడ్డి,నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,కంచు శ్రీనివాసరావు, దుడిమెట్ల లక్ష్మీ నారాయణ,జోగు సత్యం, బురుగ సీతయ్య, కాసిన రామారావు, బురుగ సీతయ్య,పోతిని నర్శింహారావు,నల్లబోతుల గోపాల్,రజిని, నారాయణ, భద్రయ్య, కసిని సీతారాములు, బక్కయక,పెద్ది వెంకటేష్,రవీంద్ర,కాకాటి రగవలు,ప్రదీప్,కకాటి కార్తి,ఉన్నారు.

## కాంగ్రెస్‌కి చెందిన 10 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 1 (మనం న్యూస్) :**పెనుబల్లి మండలం, రామచంద్రరావు బంజరు గ్రామానికి 10 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బి.ఆర్.యస్ పార్టీలో చేరాయి. వారికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై సండ్ర వెంకట వీరయ్యతో అభివృద్ధి సాధ్యమని వారు గ్రహించి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, దేవాలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల సురేష్, మందడపు అశోక్, చెక్కిలాల లక్ష్మణరావు, వంగ నిరంజన్ గౌడ్, భూక్యా ప్రసాద్, కోట ప్రభాకర్, కోట ప్రసాద్, మరీదు చంద్రశేఖర్ , గ్రామ శాఖ అధ్యక్షులు మరకలా చంటి, యలమర్తి శ్రీనివాసరావు, యలమర్తి రాంబాబు, కోమటి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ జయరావు, మారకాల వెంకటేశ్వరరావు, పరిగడపు రాములు, మారకాల రాంబాబు, సింగిసలా కృష్ణ, కొలికపోగు వెంకటేశ్వరరావు, తుంగ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## కూలీల ఆటోను ఢీకొట్టిన కారు

### తీవ్రగాయాలైన ఆరుగురుని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు




**కల్లూరు ఆగస్టు 01(మనం న్యూస్):**మండల పరిధిలోని యజ్ఞ నారాయణపురం పంచాయతీకి చెందిన కూలీలు జీవనోపాధి కోసం ఆంధ్రప్రదేశ్ ,ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, మిట్టగూడెం గ్రామంలో పత్తి చేనులో కలుపు తీసేందుకు వెళుతుండగా చెన్నూరు గ్రామంలో ఎదురుగా వచ్చిన గంపలగూడెం మండలం సొబ్బాల గ్రామానికి చెందిన కాటిన్ని నరేష్ అనే కారు డ్రైవర్( ఏపీ 39 బిఎఫ్ 4534) ఢీకొట్టడం జరిగింది. గ్రామ నడిబొడ్డున కావడంతో సంఘటన స్థలానికి స్థానికులు చేరుకొని పల్టీ కొట్టిన ఆటోను లేపి యజ్ఞ నారాయణపురం గ్రామ సర్పంచ్ రావి సూర్యనారాయణ కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ వైద్యం కోసం కల్లూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. 13 మంది కూలీలు ప్రయాణిస్తున్న ఆటోలో ఆటో డ్రైవర్ కంచే పోగు వంశీ తో సహా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పైళ్ల కనకమ్మ కు పక్కటెముక విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. కంచెపోగు చిన్న ఏసోబు కు ఎడమ చేయి విరిగింది. బంక మారతమ్మకు కాళ్ల దగ్గర ఎముక విరిగింది. కంచేపోగు రాధమ్మ, బంక స్వామిదాసు కు ఎముకలు విరిగి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన ఆరుగురు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు



## 3 వరకు నిర్ణయం తీసుకోపోతే ప్రగతి భవనం ముట్టడిస్తాం

**దమ్మపేట, ఆగష్టు 1(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 27వ రోజు భాగంగా కార్మికులు గ్రామ గ్రామాల ఇంటింటికి తిరిగారు. పట్వారి గూడెం నాగుపల్లి గడుగులపల్లి శ్రీరాంపురం మొండి వర్రె పంచాయతీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వివరించారు. 3న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల గురించి నిర్ణయం చేయకపోతే ప్రగతి భవనం ముట్టడిస్తామని తెలిపారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో 4న చలో హైదరాబాద్




**కల్లూరు టౌన్, ఆగస్ట్ 1(మనం న్యూస్):** కార్మిక సమస్యలపై ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈ నెల 4 న తలపెట్టిన చలో హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మిక గర్జన ధర్నాను జయప్రదం చేయాలని మంగళ వారం కల్లూరు పట్టణ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్ని రైస్ మిల్లులు వద్ద హమాలీ కార్మికులు ,అలాగే ఆటో మోటార్ వర్కర్స్ అడ్డాల వద్ద వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న , ఐఎఫ్టియు జిల్లా నాయకులు కే పుల్లారావు మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.



## పల్లె ప్రజలకు అండగా డా. బండి పార్థసారధి రెడ్డి

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 1 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో ఖమ్మం రాజ్యసభ సభ్యులు హెటేరో సీఎండీ డా. బండి పార్థసారధి రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఏడు అంగనవాడి సెంటర్లకు, విద్యార్థులు కావాల్సిన పరికరాలు, పశువైద్యశాలలోని ఫ్రిజ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీధర్ రెడ్డి , బీఆర్ఎస్ జోనల్ కమిటీ రైతు సమన్వయ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి , గ్రామ సర్పంచ్ చిలకమ్మ , విద్య కమిటీ చైర్మన్ అలీ ,నాయకులు బద్రి, నడ్డి శ్రీను ,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల సమిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గిరి ప్రదక్షిణ



**ఎర్రుపాలెం, ఆగస్ట్ 1 (మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు మంగళ వారం పౌర్ణమి సందర్భంగా అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గిరి ప్రదక్షణ గావించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు....

## పొదెం వీరయ్యపై, రేవంత్‌రెడ్డిపై విమర్శలు తగదు
## కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి

**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇల్లందు జీకే కాలనీ వాటర్స్ ఏరియా లో కాంగ్రెస్ పార్టీ నేత కోరం కనకయ్య అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన సభ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య. భద్రాద్రి కొత్తగూడెం ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. మంగళవారం ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ వారి బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. పార్టీలో భారీ చేరికల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా పాల్గొని పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోనికి అహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయనున్నదని అన్నారు. జిల్లాలో పార్టీ ఉనికి లేకుండా చేయాలని కొందరు బురదజల్లే కార్యక్రమాలు చేస్తూ నీలాప నిందలు చేస్తున్నారని విమర్శించారు. నేడు విమర్శించేవారు ఈ పార్టీ నుంచి బయటికి వెళ్లిన వాళ్లేనని ఆ విషయాన్ని మరిచిపోకుండా ఉండాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అనంతరం పంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేస్తామన్నారు. వారికి 11వ పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000 లను వేతనంగా చెల్లించాలని, ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, పంప్ ఆపరేటర్లు , ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్ లకు 19500 జీతం గా ఇవ్వాలని. ప్రమాదం జరిగి మరణించిన కార్మిక కుటుంబానికి పది లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని. గ్రామపంచాయతీ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులను ఆపాలని.









కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని. జీవో నెంబర్ 51 ని సవరించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు తదితర అంశాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చే య ు న ు ం దా వ ు ని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులతో పాటు బోళ్ల సుర్యం మడుగు సాంబమూర్తి శ్రీనివాస్ ఆముదాల ప్రసాద్ ధనుంజయ్ ఝాన్సీ కోరం సురేందర్ పాలెపు వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు మంగీలాల్ గణేష్ మధు కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్) :** ఇల్లందు హరిహర క్షేత్రంలో మంగళవారం రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు పూజా ద్రవ్యాలు వారి అందించి మంగళవారం నాటి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ అధికారి బి. సూర్యప్రకాశ్ రావు , డైరెక్టర్ డికొండ నాగరాజు ,తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఖమ్మం జిల్లా ఇల్లందు డివిజన్ సభ్యుడు గాయత్రి పరివార్ సతీష్ ఖండేల్వాల్, కొత్తగూడెం నివాసి రమాదేవి, దేవాలయ సిబ్బంది, పెద్దినేని రామకృష్ణ, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిష్టియన్ మైనారిటీలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మైనారిటి జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 1 (మనంప్రతినిధి) :** క్రిష్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, తెల్ల రేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఈ రెండూ లేని వారు, 'బిసి-సీ' కుల ధృవీకరణ పత్రం తహశీల్దార్ నుండి పొందినది లేదా , చర్చ్ ద్వారా పొందిన బాప్టీజం సర్టిఫికేట్ తీసుకుని డబ్ల్యూ .డబ్ల్యూ. డబ్ల్యూ. టి ఎస్ ఓ బి ఎం ఎం ఎస్ .జీ ఓ వి. ఇన్ అనే వెబ్ సైట్ నందు ఈ నెల 14వ తేదీ లోపు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్ కి సంప్రదించాలని సూచించారు.



## ప్రపంచ ఆటో యూనియన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

### కార్మికుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం....

**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలోని ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ టిఏడిఏ ఆటో యూనియన్ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ అడ్డా నందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ జెండావిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులకు ఏ చిన్న కష్టం వచ్చినా పెద్ద దిక్కులుగా ఎమ్మెల్యే పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని ఉడత భక్తిగా వంద మందికి లైసెన్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ప్రజాప్రతినిధులు ఆటో టి ఏ డి ఏ యూనియన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు...





## మద్యానికి బానిసై వేధిస్తున్న కొడుకును గొడ్డలితో నరికి చంపిన తండ్రి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 1 (మనం ప్రతినిధి):** మద్యానికి బానిసై డబ్బులకోసం వేధిస్తున్న కొడుకును, తండ్రి గొడ్డలితో నరికి చంపాడు. వివరాల్లోకి వెళ్ళితే, కొత్తగూడెం పట్టణం సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఏరియాలో నివాసముంటున్న రాజయ్య కొడుకు శంకర్ (38) మద్యానికి బానిసై, నిత్యం డబ్బుకోసం వేధిస్తుంటే వాడు. ఏ పని లేకుండా జులాయిగా తిరుగుతూ మద్యం కోసం కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులను వేధిస్తూ ఉండేవాడు శంకర్. వయసు మీదపడినా కుటుంబ భారాన్ని మోస్తున్న తల్లిదండ్రులు కొడుకు టార్చర్ ను భరించలేక నిత్యం బాధలు పడుతూ ఉండేవారు. ఇదే క్రమంలో రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన శంకర్ డబ్బు కోసం తండ్రితో గొడవపడ్డాడు. గొడవలు భరించలేని శంకర్ అన్న, వదిన రాత్రి సమయంలో వేరే ఇంటికి వెళ్లారు. గొడవ పెద్దగా జరగడంతో ఉదయం సుమారు 5 గంటల సమయంలో రాజయ్య మంచం పై పడుకుని ఉన్న శంకర్ ను గొడ్డలితో నరికి హత్య చేసి కొత్తగూడెం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. దీనితో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. కాగా స్థానికులు శంకర్ బయట వ్యక్తులతో బాగానే ఉండేవాడు కానీ తల్లిదండ్రులను మాత్రం డబ్బుల కోసం నిత్యం వేధిస్తూ ఉండేవాడని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎన్ఆర్ఐ ప్రసాద్ కూనరపు వితరణ

## –గాంధార్ల సమ్మయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

## – ఎన్నారై ప్రసాద్ సేవలు అభినందనీయం ః కటకం గణేష్

**పినపాక, ఆగష్టు 01(మనం న్యూస్) ః** మండల పరిధిలోని తోగూడెం గ్రామానికి చెందిన గాంధర్ల సమ్మయ్య ఇల్లు ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమయింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం(టీ. టీ. ఏ) ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, గోపాలరావుపేటకు చెందిన ఎన్నారై ప్రసాద్ కూనారపు బాధిత కుటుంబానికి అండగా ఉండడానికి ముందుకు వచ్చారు.ఈ నేపథ్యంలో మంగళవారం తో గూడెం గ్రామంలో ప్రసాద్ తండ్రి కూనరపు బక్కయ్య, సోదరుడు కూనారపు రాము రూ.4 వేల విలువైన 50 కేజీల బియ్యం,ఇతర నిత్యవసర సరుకులు బాధిత వ్యక్తి సమ్మయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కటకం గణేష్ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఎన్నారై ప్రసాద్ కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబాల దీనగాధను తెలుసుకొని ఆర్థిక సాయం, వితరణలు అందిస్తూ మానవత్వం చాటుకోవడం అభినందనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో టీ టీ ఏ భద్రాద్రి కొత్తగూడెం సభ్యులు కొత్త దామోదర్ గౌడ్,బండ మనోజ్ కుమార్ రెడ్డి, కూనారపు సత్యనారాయణ ,కలసాని శ్రీనివాస రెడ్డి, పుప్పాల రామూర్తి,వాలాద్రి రాజి రెడ్డి, డా. రాజు,చిర్ర ఉప్పలయ్య గౌడ్, నరేష్ రెడ్డి, సల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

**మణుగూరు, ఆగస్టు 1(మనం న్యూస్) :** 1 ఆగస్టు 2023 నుండి 07 ఆగస్టు 2023 వరకు మణుగూరు సేక్టారు పరిధిలోని అన్నారం అంగన్వాడి. కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. తల్లిపాల వారోత్సవాలలో



భాగంగా తల్లులకు మీటింగ్, ర్యాలీ ఎస్ఏఎం, ఎంఏఎమ్ పిల్లలను బరువులు ఎత్తులు ఎం యు ఏ సి తీశారు. 5 సంవత్సరాల పిల్లలందరిని బరువులు ఎత్తులు ఎంవోఏసి తీశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అనూష ఏఎన్ఎం .కే. వెంకటలక్ష్మి అంగన్వాడి టిచర్, ఛిజి.కళావతి ఈ కార్య క్రమాని ఉద్దేశించి మాట్లాడుతు రూ. ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టడం, వలన వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో. అంగన్వాడి టీచర్ సిహెచ్. కళావతిడాక్టర్ అనూష ,ఏఎన్ఎం వెంకటలక్ష్మి ,ఆశ , గోవిందమ్మ, పి.బాలరాజు. ఆయా – జయమ్మ, తల్లులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐలను కలిసిన ఆటో యూనియన్ సభ్యులు

**బూర్గంపహాడ్, ఆగష్టు 1 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండలానికి నూతనంగ విచ్చేసిన ఎస్ఐ లు,రాజ్ కుమార్,నాగ బిక్షాన్ని బూర్గంపహాడ్ ఆటో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్లో శాలువా కప్పి,పుష్పగుచ్ఛం ఇచ్చి కలిశారు,ఈ క్రమంలో మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్ పలు సూచనలు చేశారు.ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫామ్ లేని పోలీస్ అని,ముందుగా ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలి అని ఎదైన రోడ్డు ప్రమాదాలు సంభవించిన తరుణంలో ప్రమాదానికి గురైన వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి అని మన మంచి పనులే రేపటి మన పిల్లల మంచి భవిష్యత్తు అని ముఖ్యంగా ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,వాహనాలకు చెందిన అన్ని పత్రాలు కల్గి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడిపితే మీ ప్రాణాలే కాక ఎదుటి వాహనదారుల ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తుందని ఇంట్లో మీకోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూసే మీ భార్య బిడ్డల కళ్ళ నుండి నీరు తెప్పించకుండ మీరే జాగ్రత్త పడాలి అని వివరించారు.అనంతరం ఆటో డ్రైవర్లతో అదనపు ఎస్ఐ నాగ బిక్షం మాట్లాడుతూ ఆటోలకి మల్టీ టోన్ హారన్లు,మ్యూజిక్ సిస్టమ్ బాక్సులు పెట్టి సౌండ్ పొల్యూషన్ కి కారణం కావద్దు అని,రోడ్లపై ఆటోలు నిలిపి ప్రయాణికులను ఎక్కించడం,దించడం లాంటివి చేయొద్దని రోడ్డు ప్రక్కకు ఆపి



ఎక్కించడం,దించడం శ్రేష్టకరమని,ప్రమాదాలకు తావు లేకుండా తగు జాగర్తలు పాటించి,కాకి చొక్కాలు ధరించాలి అని,ఆటోలో ఎక్కే ప్రయాణికులు మద్యం,గుడుంబా,గంజాయి మాదకద్రవ్యాలు తీసుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని అలాంటివారు మీ కంటపడితే తక్షణమే మాకు తెలియజేయాలని లేనియెడల విరితో పట్టుబడ్డప్పుడు మీరు కూడా శిక్ష అర్హులవుతారని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ సాదిక్ పాష,వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాష,ప్రధాన కార్యదర్శి షేక్ పెద్ద యాకూబ్,సహాయ కార్యదర్శి కేసుపాక సంపత్,ప్రచార కార్యదర్శి చిప్పా సాయి నిఖిల్,ప్రచార సహాయ కార్యదర్శి షేక్ మైను,కోశాధికారి కొట దారుగ , ఆటో యూనియన్ సభ్యులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నూతన ఎస్ఐలను కలిసిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు

**బూర్గంపహడ్, ఆగష్టు 1 (మనం న్యూస్)ః** భద్రాద్రి జిల్లా దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బి.వి రాజు, జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆదేశాల మేరకు బూర్గంపహడ్ మండలానికి సాధారణ బదిలీల్లో నూతనంగా వచ్చిన ఎస్ఐలు రాజ్




కుమార్, నాగ బిక్షం లను దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి,పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు మీశ్రేయోభిలాషులు మీ సమస్యలను పోలీసులతో పంచుకోవాలని,మహిళలకు పోలీసులు ఏప్పుడు రక్షణగా ఉంటారని, విద్యార్థులు, మహిళలు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత,పినపాక నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ ముదిగొండ వరలక్ష్మి,అధికార ప్రతినిధి హాలావత్ శారద,బూర్గంపహాడ్ మండల సెక్రెటరీ దార్ల బేబీ రాణి మరియు కమిటీ మెంబర్ మంగ పాల్గొన్నారు.

# వరద ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు

**చర్ల , ఆగస్ట్ 1( మనం న్యూస్ ) ః** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వర్షాకాలం వచ్చిందంటే అంటూ వ్యాధులు అంటిపెట్టుకొని ఉంటాయి. ముఖ్యంగా పారిశుద్ధ్య తక్కువగా ఉండే గ్రామాలు. ఏజెన్సీ ప్రాంతాలలో ఈ అంటూ వ్యాధులు సూర్య ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు తీవ్రముంపు గురియ్యాయి. వరద తెచ్చిన వరద ఎంతో ప్రమాదకరంగా మారింది. అసలే ఈ సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలి అవకాశం ఎక్కువగా ఉన్న తరుణంలో ఈ వరదలు ఏజెన్సీ వాసులను మరింత కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో వరదల్లో చిక్కుకున్న గ్రామాల్లోని గిరిజనులు అంటువ్యాధులు బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధుల లక్షణాలు ఏ విధంగా గుర్తించాలి. తక్షణమే ఎవరిని సంప్రదించాలి. అనే సందేహాలపై గ్రామస్తులకు తగిన వివరణ ఇచ్చిన.చర్ల ,సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మోనికా మంగళవారం డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ చర్ల వారి ఆధ్వర్యంలో సుబ్బంపేట గ్రామంలో ఆరోగ్య సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో 30 మందికి వైద్య పరీక్షలు చేయటం జరిగిందని ఇద్దరు జొరపిడుతులకు చికిత్స చేయడం జరిగిందని. మిగతా చిరు వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని. ఆరోగ్య శిబిరానికి వచ్చిన తల్లులు గర్భవతులకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈ నెల ఆగస్టు 1 నుండి 8 ఆగస్టు వరకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవశ్యకత గురించి, తల్లి బిడ్డకు పాలు ఇచ్చే విధానం గురించి, పాలిచ్చే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల



గురించి. తెలియజేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి తీవ్ర లోప పోషణ మరియు లోప పోషణ పిల్లల వివరాలను అడిగి పిల్లలను పరీక్షించి చికిత్స మరియు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ చర్ల మండల పరిధిలో ఉన్న మెడువాయి కాలనీ, గొమ్ము గూడెం గ్రామాలలో డా.దివ్య నయన అధ్వర్యంలో ఇంటి,ఇంటి సర్వే నిర్వహించి.2 గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహించినారు.మేదువాయి కాలనీ లో జ్వరం కేసులు నమోదు కాలేదు అని గోమ్ముగూడెం లో 1 జ్వరం కేసుగా రక్త పరీక్ష చేయగా నెగెటివ్ అని నిర్ధారించారు.రెండు గ్రామాలలో50 మందికి సాధారణ వ్యాధుల కు మందులు అందజేశారు.గోదావరి ముంపు, వర్షాల కారణంగా అందరూ కాచి చల్లార్చిన మంచినీరు త్రాగ వలెను అని తెలియజేసి నారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ సత్య నారాయణ, హెచ్.ఈ.ఓ బాబురావు,హెల్త్ అసిస్టెంట్ రాజ్య లక్ష్మి,ఆశా కార్యకర్త పద్మావతి,రమాదేవి, సారమ్మ,రాంబాబు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ వైద్య శిబిరం..

**కరకగూడెం, ఆగస్టు 1 (మనం న్యూస్):** ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో రఘునాధపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 80 మంది రోగులను పరీక్షించి ఆయుర్వేదిక్ మందులు అందజేశామని ఆయన తెలిపారు. ఆయుర్వేదిక్ మందుల వలన సైడ్ ఎఫెకట్స్ ఉండవని ఆయన తెలిపారు. ఆయుర్వేదిక్ వైద్యశాలలో అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ శ్రీనివాసరావు ఏఎన్ఎం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# వరద బాధితులకు సహాయం

**గుండాల ఆగస్టు 1(మనం న్యూస్):** గుండాల మండలం లో నర్సాపురం గ్రామంలో భారీ వర్షాలు కు గుండాల సాయనపల్లి గ్రామాల్లో భారీ వర్షాల వలన వాగులు పొంగి ఇళ్ళ పైకి వచ్చి సర్వం కోల్పోయిన30మంది బాధితులకు సుమారుగా70వేల



విలువైన నిత్యావసర సరుకులు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త మాడే మంగయ్య అందించారు. సేవ గుణం కలిగి మానవత దృక్పథంతో సేవ చేయడమే అభిమతం అని మంగయ్య అన్నారు. సాయనపల్లి నర్సాపురం గ్రామంలో ముంపు బాధితులను ఇల్లు కొట్టుకొని పోవడం చూసి కన్నీరు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఎం.ఎల్.ఎ హరిప్రియ నాయక్ కు వినతి

**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇల్లందు ఎఐటియుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యునీయన్ ఆద్వర్యంలో మంగళవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయి అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ కి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు ఈ ̆సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు 1975 నుండి ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నందుపనిచేస్తున్నారని వీరిని మాతా శిశు సంక్షేమం కొరకు నియమించారని కాని నేడు వారికి హెల్త్, రేవీన్యు, మండల డవల్ప్మెమ్మెంట్ ,ఎలక్షన్ కమీషన్ తదితర డిపార్ట్మెంట్లలో అదనంగా విధులు చేపిస్తు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రస్తుతం14 రకాల రికార్డులు, ఆన్లైన్ సేవలు, బిఎల్వో డ్యూటిలు నిర్వహిస్తున్న వీరి వేతనాలు మాత్రం పెంచటం లేదని ప్రస్తుతంటీచర్లకు13500,హెల్పర్లకు7800 ప్రభుత్వం చెల్లిస్తున్నది చాలిచాలని వేతనాలతో కుటుంబ పోషన భారమైందని నేడు నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోయినాయని ఇలాంటి పరిస్థితుల్లో వీరి వేతనాలు సరిపోవడం లేదని కనీస వేతనం26000 రుపాయలు చెల్లించాలని, అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్హతలను బట్టి ఐసిడిఎస్ తొ పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు కల్పించాలని, సర్వీసు సీనియారిటీ ప్రకారం గ్రేడ్–2 సూపర్వైజర్ పరీక్షలకు వేయిటేజ్ మార్కులు ఇవ్వాలని, గ్రాట్యూటి ఇచ్చి పదవివిరమన



బెనిఫిట్స్10 లక్షలు ఇవ్వాలని, మరణించిన టీచర్లకు, హెల్పర్లకు 10 లక్షల భీమా కల్పించి ,దహన సంస్కారాలకు 30 వేలరుపాయలు ఇవ్వాలని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత రద్దు చేసిన టిఎ–డిఎ 2016 నుండి చెల్లించాలని, మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు జారిచేయాలని, కొలతలతొ సంబంధం లేకుండా సెంటర్ అద్దేలు ఇవ్వాలని, టీచర్లకు మరియు హెల్పర్లకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని తదితర డిమాండ్లను జరగబోయే శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాలని వారు శాసనసభ్యురాలిని కొరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మమత, ఇందిరా, నర్సుబాయ్, వసంత, నాగలక్ష్మి, లక్ష్మి మణి, శారదా, శాంతకుమారి, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఎఐటియుసి డివిజన్ అద్యక్షులు జంగపల్లి మోజెస్, సహయ కార్యదర్శి షేక్ షంశుద్దిన్, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడే రోజు ముందున్నది

## రేగా జాగ్రత్త ! : కాంగ్రెస్ నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి

**బూర్గంపహాడ్, ఆగష్టు 1 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సారపాక గ్రామం లో పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పినపాక నియోజకవర్గం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలేబోయిన శ్రీవాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పై ఘాటైన విమర్శలు చేసారు. ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడేరోజు ముందున్నది. ఎంతో మంది రాజకీయ నాయకులు పార్టీలు మారారు గొప్పగా పేరు ప్రఖ్యాతలు గడించారు కానీ నమ్ముకున్న వాళ్ళని మోసం చేయలేదు,



నీలాగా కన్నతల్లి లాంటి పార్టీని అమ్ము కోలెదు, ఇది నీకు నీచపు చరిత్ర కాదా, రాజకీయ జ్ఞానం లేని నీకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని, నమ్మిన వారిని కాదని నీ పతనాన్ని కోరుకునే వారిని దగ్గర చేసుకున్నావు మీ పతనాన్ని నువ్వే కోరుకుంటున్నావు నిజం తెలుసుకో అనిహితవు పలికారు. ప్రజలు నిన్ను అసహ్యించుకుంటున్నారు.. స్వార్థానికి నువ్వు అమ్ముడుపోయావు కాంగ్రెస్ పార్టీ ఓటర్ల బిక్షతో గెలిచి కూటమిగా వేసిన ఓటర్లను అమ్ముకొని వచ్చిన సొమ్ముతో విర్రవీగుతున్నావు.. నువ్వు అమ్ముడుపోయిన ప్రతి పైసా కి ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పవలసిన రోజు తప్పకుండా వస్తుందన్నారు. నువ్వు టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోలేదు అని జీవో తీసుకురాగలవా అభివృద్ధి కోసం పార్టీ మారుతానని చెప్పిన నువ్వు ఇలాంటి జీవో ఉన్నదా ఉంటే ప్రజల ముందుకు తీసుకు రాగలవా, ఆ జీవో తీసుకువచ్చే దమ్ము నీకు ఉందా, రాజకీయ జీవితం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని వదిలి ఓనమాలు దిద్దిన కార్యాలయాన్ని కబ్జా చేసిన గొప్ప ఘనుడు నీవు... నమ్మిన వారిని నట్టేట ముంచావు నట్టేట ముంచే వాళ్ళని అడిగి ఇంట్లో ఉంచుకున్నావు. మణుగూరు నడిబొడ్డున ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలన్నీ కబ్జా చేసిన ఘనత నీది. పట్టణంలో ఉన్న పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసిన నువ్వు పల్లె ప్రాంతాల్లో ఎన్ని రకాల కబ్జాలు చేసి ఉంటావు ప్రజా ఆలోచనకే వదిలేస్తున్నాము అన్నారు. నీ పతనానికి నువ్వే తొలి మెట్టు వేసుకున్నావు అంతా నేనే చేశాను అని విర్రవీగడం కాదు ప్రజా ప్రాంగణంలో నీ పరిస్థితి ఏంటో నీకు తెలుసు.. నీ తోటి ఉపాధ్యాయులను దోస్తులను సీనియర్లను జూనియర్లను ప్రాణానికి ప్రాణమైన నీ స్నేహితులను ప్రజల జీవితాలతో ఆడుకుంటూ రాజభోగాలు అనుభవిస్తున్నావు.. నీ రాజభోగాలను బొంద పెట్టే ఆయుధాన్ని నీ చేతులతో నీ మాటలతో నీ అనుచరులతో నువ్వే దృఢంగా తయారు చేసుకుంటున్నావు. నీ అనుచరులే నీ పతనానికి నాంది పలుకుతారు అన్నది అక్షర సత్యం. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉద్యోగం నుంచి వచ్చిన నువ్వు ఎన్నో మాఫియా గ్యాంగులు తయారు చేసుకొని సంబరపడిపోతున్నావు ఎంతటి గ్యాంగ్ అయినా సరే కనుమరుగు అయిపోవాల్సిందే గుర్తుపెట్టుకో ఓ ప్రజా ప్రతినిధి ఆనాడు కెసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేస్తే ఈనాడు పినపాక నియోజకవర్గ ప్రజల ఓట్లను ఆమ్ముకుని నువ్వు పినపాక ప్రజానీకాన్ని మోసం చేశావు.. నీ పతనాన్ని శాసించే వాళ్ళు నీ వెంట ఉన్నారు అది గమనించుకో. పదవి ఉందన్న అహంకారంతో ప్రజాధనం దోచుకుంటున్నావు ప్రజాక్షేత్రంలో ప్రతిదానికి జవాబు చెప్పాల్సిన రోజు త్వరలోనే ఉన్నది అని శ్రీవాణి విమర్శలు గుప్పించారు.

# అంగన్వాడి సెంటర్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణం 20వ వార్డు స్టేషన్ బస్తి అంగన్వాడి సెంటర్ నందు మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20వ వార్డు కౌన్సిలర్ మోగిలి లక్ష్మి పాల్గొన్నారు వారి ఆధ్వర్యంలో చిన్నారుల వయసుల వారిగాఎత్తు,బరువు కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది సూచనలను పాటిస్తూ వారు అందించే పౌష్టికమైన ఆహారాన్ని గర్భిణీలు పిల్లలు ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ తీసుకోవాలని క్రమం తప్పకుండా టీకాలను వేయించుకోవాలని పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించి తల్లిపాలను ఆరు నెలల వరకు విధిగా అందించి తల్లి బిడ్డలు క్షేమంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ సూపర్వైజర్ విజయ,అంగన్వాడి టీచర్ ఉమాదేవి,ఆశా సునీత,యూ.పీ.ఎస్ స్కూల్ హెచ్ఎం బుచ్చయ్య,సుజాత,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు



# రోడ్డు వెడల్పు లో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలు ఇవ్వాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 1 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం మున్సిపాలిటీ గణేష్ టెంపుల్ ముందు నుండి ప్రగతి నగర్ చివరి వరకు నిర్మాణం చేసే రోడ్డు వెడల్పు లో భాగంగా నష్టపోయిన ,ఇండ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలు



ఇవ్వాలని, బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె .సాబీర్ పాషా ప్రభుత్వ అధికారులకు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. రోడ్డు వెడల్పు లో భాగంగా మున్సిపల్ అధికారులు జెసిబి లతో ట్రాక్టర్లతో తమ ఇళ్ళను అన్యాయంగా కూల్చి వేస్తున్నారని బాధితులు సిపిఐ నాయకులకు చెప్పగానే సంఘటనా స్థలానికి సాబీర్ పాషాతోపాటు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై .శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కంచర్ల జమలయ్య ,18 వ వార్డు కౌన్సిలర్ పి. సత్యనారాయణ చారి, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల జిల్లా కన్వీనర్ బొంకూరి పరమేశు తదితర నాయకులు ప్రగతి నగర్ బస్తీకి చేరుకొని మునిసిపల్ కమిషనర్, టి పి ఓ, తదితర అధికారులతో మాట్లాడి రోడ్డు వెడల్పులో ఇండ్లు పూర్తిగా కోల్పోయి నిరాశ్రయులైన వారికి తప్పనిసరిగా వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బాధితులుకు అండగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామని సాబీర్ పాష వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్ ,జహీర్ ,స్వామి, యాకూబ్ ,పాండు ,దర్గా, రాజమ్మ ,ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సమ్మెచేస్తే విధుల నుంచి తొలగిస్తారా..?

## – తొలగించిన మహిళా కార్మికులను విదుల్లోకి తీసుకోవాలి

## – మిడ్డేమీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 1 (మనంప్రతినిధి) :** న్యామైన సమస్యల పరిష్కారంకోసం పది రోజులు సమ్మె చేస్తే విధుల నుంచి తొలగించి మహిళా కార్మికులను అన్యాయం చేస్తారా అని ఏఐటియుసి అనుబంధ మిడ్డేమీల్స్ వర్కర్స్



యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి ప్రశ్నించారు. తొలగించిన కార్మికులను విదుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్, డీఈవో, ఎంఈవో, లక్ష్మి దేవిపల్లి మండల తహాశీల్దార్లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ లక్ష్మి దేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ళ యుపిఎస్ పాఠశాలలో కంటెం అరుణ, కంటెం శ్రీలత, ధర్మరాజుల రమణమ్మ అనే ముగ్గురు మహిళలు మద్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారని, ఈ పథకం ప్రారంభం నుంచి సుమారు 22 సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కు లేకుండా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి హామీ అమలులో జాప్యం జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకున్నామన్నారు. అన్ని పాఠశాలల కార్మికులతో పాటు రేగళ్ళ యుపీఎస్ పాఠశాల మిడ్డేమీల్స్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. పాఠశాల భాద్యులుగా ఉన్న ప్రధానోపాధ్యాయురాలు సమ్మెలో పాల్గొన్నారనే సాకుతో విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటన ఎక్కడా చోటుచేసుకోలేదని, ఒక్క రేగళ్ళ యుపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అత్యుత్సాహంతో కార్మికులను తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు కార్మికులకు జరిగిన అన్యాయంపై స్పందించి తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ తీసుకోవాలని, విధుల నుంచి తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాదితులు, నాయకులు కంటెం అరుణ, కంటెం శ్రీలత, ధర్మరాజుల రమణమ్మ, ప్రభావతి, మంగ ఉన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేంరాజు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 1 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెంరాజు, సింగరేణి ఎస్టేట్ ఏరియా హెచ్ ఓ డి థావుర్యా లు కలిసారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జిల్లా జడ్జికి ప్లాంట్( మొక్క) అందజేశారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (మనం ప్రతినిధి) :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనితవాణి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఆగస్టు,01(మనం ప్రతినిధి):** జిల్లాలోని మున్సిపాలిటీ లలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అభివృద్ధి ఎస్ డి ఎఫ్ పనులను మున్సిపల్ కమిషనర్ లతోను, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రెండు ఎకరాల స్థలంలో పిల్లల పార్కు ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా పార్కులలో కూర్చునేందుకు బెంచీలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.నూకల రామచంద్రారెడ్డి విగ్రహం ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని



పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఫౌంటెన్ నిర్మించాలని కలెక్టర్ తెలియజేశారు.అదేవిధంగా మహబూబాబాద్ లో కళాక్షేత్రం తాసిల్దార్ కార్యాలయం భవనాల నిర్మాణ పనులు సర్వేపల్లి విగ్రహం నుండి పత్తిపాక వెళ్లే రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు.విద్యుత్ పోల్స్ తరలింపు ప్రక్రియ వేగవంతంగా ఉండాలన్నారు ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు రహదారులు మురుగు కాలవ పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్ కుమార్ మహబూబాబాద్ మరిపెడ డోర్నకల్ తొర్రూరు మున్సిపల్ కమిషనర్లు ప్రసన్న రాణి రాజు మునవర్ అలీ, సరస్వతి డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ -9 ద్వారా 35 మంది బాలలకు రక్షణ : ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (మనంప్రతినిధి) :** జులై ఒకటో తారీకు నుండి 31 వ తారీకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ - 9 ద్వారా జిల్లాలో 35 మంది బాలలను సంరక్షించినట్లుగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.35 మంది బాలలలో 30 మంది మగ పిల్లలు,05 గురు బాలికలను గుర్తించడం జరిగిందని తెలిపారు.ఇందులో ఇతర రాష్ట్రానికి చెందినవారు 10 మంది బాలురు,01 బాలిక ఉన్నట్లు తెలిపారు.వ్యాపార సముదాయాలలో, పరిశ్రమలలో మరియు ఇతర ప్రదేశాలలో బాల బాలికలతో పనులు చేయిస్తున్న 28 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేసారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా సంరక్షించిన బాలబాలికలు 33 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.ఇద్దరిని బాలుర సంరక్షణ గృహంలో అప్పగించడం జరిగిందని అన్నారు.బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాల బాలికలతో ఎవరైనా చాకిరీ చేయించుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.ఆపరేషన్ ముస్కాన్ బృందంలో పనిచేసిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.



## కేసుల పై అవగాహన పెంచుకోవాలి



**మహబూబాబాద్ ఆగస్టు 01(మనం ప్రతినిధి):** కోర్టు కేసులలో అధికారులు అవగాహన పెంచుకొని పటిష్టమైన నివేదిక అందించాలని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి పి చంద్రశేఖర్ ప్రసాద్ కోరారు.మంగళవారం జిల్లా కోర్టులో జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవర్ లతో కలిసి జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జ్ పి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ... కోర్టుకు సమర్పించే కేసులపై మాట్లాడుతూ ఒక క్రమ పద్ధతిని అవలంబించాలన్నారు అదేవిధంగా కేసు ప్రారంభమైన దగ్గరుండి ముగించే వరకు ప్రతి వివరాలు నమోదు చేయాలన్నారు.కోర్టు కేసులకు ఎప్పుడు వచ్చిన వారే వస్తున్నారని మిగతా వారికి అవగాహన ఉండడం లేదన్నారు. నిబద్ధతతో పనిచేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కేసు పూర్వపరాలు అర్థమవుతాయని తద్వారా ముగించేందుకు అవకాశం ఉంటుందన్నారు అధికారులు ప్రతి కేసు పై ఆసక్తి చూపాలన్నారు కేసు పూర్వపరాలు పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరించాలన్నారు.జిల్లా అధికార యంత్రాంగం పనితీరు మెరుగ్గా ఉందని ఎ ర ి ం త మెరుగుపరిచేందుకే ఈ ప్రయత్నమన్నారు.ఈ సందర్భంగా 45 లక్షలతో చేపడుతున్న కోర్టు అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకుంటూ సాధ్యమైనంత త్వరగా చేపట్టాలన్నారు ఎంపీడబ్ల్యూ కేసులపై సమీక్షించారు క్రమ పద్ధతిన పెట్టేందుకే ఈ అవగాహన కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు జిపి కొంపెల్లి వెంకటయ్య ఈజిపి ఆనంద్ కుమార్ ఆర్ అండ్ బి డి శ్యాంసింగ్ తాసిల్దార్ నాగ భవాని డిఎస్పి సత్యనారాయణ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: ప్రిన్సిపాల్ రమేష్

**గార్ల ఆగస్టు 01(మనం న్యూస్):** విద్యార్థి దశ నుండే పిల్లలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ అన్నారు.సోమవారంనాడు నాడు కేంద్ర రాష్ట్రాలలో ఏవిధంగా ఎన్నికలు నిర్వహిస్తారో అదేవిధంగా పాఠశాలలో స్కూల్ లీడర్ అసిస్టెంట్ లీడర్ ఎన్నికలు నిర్వహించి మంగళవారం అభ్యర్థుల ఎదుట కౌంటింగ్ నిర్వహించి ఎన్నుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. దీని వలన కేంద్ర రాష్ట్రలలో ఏవిధంగా ఎన్నికలు నిర్వహన జరుగుతాయో విద్యార్థులకు అవగాహన నిర్వహించి ప్రయోగాత్మకంగా చూపించడం జరిగిందన్నారు. పాఠశాల స్కూల్ లీడర్ గా ఎం.జాగృతి అసిస్టెంట్ లీడర్ గా కె.సృతిని విద్యార్థులు ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఎన్నికైన విద్యార్థులను స్కూల్ కరస్పాండెట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సంజీవడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, బాలరాజు, మునీర్, విజయరాజ్, ఉపేందర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా జాయింట్ కలెక్టర్ పరస రాంబాబును కలిసిన కొత్తగూడెం ఏరియా జిఎం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (మనంప్రతినిధి) :** ఎం.షాలెం రాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ పరస రాంబాబును కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెంరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం తో సన్మానించారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియా లోని బొగ్గు ఉత్పత్తి రవాణా గురించిన వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంషాలెం రాజుతో పాటు సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి థావుర్యా నాయక్, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బీమా చెక్కు అందజేత

**మధిర, ఆగస్ట్ 1(మనం న్యూస్):** ఖమ్మంపాడు సొసైటీ పరిధిలోని తేలు కొండి శోభనయ్య మరణించడం వలన వారి భార్య తేలు కొండి అచ్చమ్మ కి 50 వేల రూపాయల బీమా చెక్కును డిసిసిబి ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు మంగళ వారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ సభ్యులు ప్రతి ఒక్కరూ విధిగా బ్యాంకు రుణాలను వినియోగించుకొని సక్రమంగా రుణాలు చెల్లిస్తే మన బ్యాంకు పరపతి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్, సూపర్వైజర్ గోపి రెడ్డి, మరియు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభిమాన నాయకుడికి ఆప్యాయతతో ఆలింగనం

### మార్కెట్, అమ్ బజార్లో పర్యటించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ వ్యాపారులతో మాటామంతీ





**ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధి లోని కూరగాయల మార్కెట్, ఆమ్ బజార్లో మంగళవారం ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పర్యటించారు. కొంతకాలంగా ప్రజలకు దూరంగా ఉన్న నాయకుడు ఆప్యాయంగా పేరుపేరుతో వ్యాపారులను పలకరించారు. అభిమాన నాయకుడు రావడంతో వ్యాపారులు అభిమానంతో కరచాలనం చేస్తూ ఆప్యంగ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆయన వారితో మాటా మంతి చేశారు. ఇలాంటి పట్టణానికి వెంకట్ గౌడ్ హయాంలో 120 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన విషయాన్ని వారు సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన ఎవరికి మద్దతు ఇస్తే మార్కెట్ వ్యాపారులంతా వారికే తమ మద్దతు ఇస్తామని తెలిపారు. అనంతరం మార్కెట్లో కూరగాయలను ప్రజలకు తక్కువ రేట్ లో విక్రయిస్తున్న వ్యాపారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యాపారులు ఎస్కే గౌస్, నారాయణ, నాగేశ్వరరావు, భాస్కర్, విక్కి, వెంకట్, గోపి, శ్రీహరి, మామిడి శివకుమార్, కమల్ కోరి,స్వామి, కోటగిరి రాజేందర్, కోడి రాజేందర్, మునాఫ్, శేషు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు...